క్లుప్తంగా

పంపిణీకి సిద్ధంగా ఎరువులు

తర్లుపాడు: తర్లుపాడులోని రైతు భరోసా కేంద్రంలో 20-20-0-13, 28-28-0 ఎరువులు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయాధికారి ఆర్.చంద్రశేఖర్ తెలిపారు. కావాల్సిన రైతులు పొలం పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కాపీతో రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీ ధరపై ఎరువులు అందిస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

స్పందనలో 17 అర్జీలు

గిద్దలూరు రూరల్: స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 17 అర్జీలను నగర పంచాయతీ కమిషనర్ వై.రామక్రిష్ణయ్య, తహసీల్దార్ కె.విజయకుమారిలు స్వీకరించారు. టిడ్కో గృహాల కోసం, రోడ్డు బాగు చేయాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని, వంటి ఇతర సమస్యల పై స్థానికులు అధికారులకు అర్జీలను అందించారు.

1న సీతారామచంద్ర స్వామి స్థిర ప్రతిష్ఠ

రాచర్ల: మండలంలోని యడవల్లి పంచాయతీ పరిధిలోని అంకిరెడ్డిపల్లెలో సీతారామచంద్ర స్వామి ఆలయ స్థిర ప్రతిష్ఠ మహోత్సం నిర్వహిస్తున్నట్లుగా కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. జూన్ 1వ తేదీ ఉదయం గణపతిపూజ, స్వస్తిపుణ్య వాచనము, 2 దేవతా హోమాలు, 3న మూల మంత్ర హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. అన్నదానాన్ని కామూరి రమణారెడ్డి అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు.


అంకిరెడ్డిపల్లెలో ముస్తాబవుతున్న సీతారామచంద్రస్వామి ఆలయం

స్పందనలో వినతుల వెల్లువ

మార్కాపురం: తమ సమస్యలను పరిష్కరించాలని డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు సోమవారం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతి పత్రాలు అందించారు. సోమవారం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జి.సుజాత యర్రగొండపాలెంలో ఇళ్లులేని నిరుపేదలకు స్థలాలు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. దొర్నాలలో ఒకరి భూమిని మరొకరు ఆన్‌లైన్ చేయించుకుని బ్యాంక్‌లో రుణం తీసుకున్నారని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం పశ్చిమ ప్రకాశం కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఇంకా వివిధ ప్రాంతాల నుంచి పలువురు అర్జీదారులు వినతి పత్రాలు ఇచ్చారు. మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం గ్రామంలో సర్వే నంబర్ 313లో తమకు చెందిన 15 సెంట్ల భూమిలో కొందరు అనధికారికంగా నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని తొలగించాలని సబ్ కలెక్టర్‌కు డీవీ సుబ్బారెడ్డి వినతి పత్రం అందజేశారు.


సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘ నాయకుడు వెంకటరామిరెడ్డి

కంభం: మదర్ థెరెస్సా కాలనీ అప్రోచ్ రోడ్డు సమస్యపై అధికారులు రెండు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకోని పక్షంలో జూన్ 1న ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో 10 గంటల నిరవధిక దీక్ష చేపట్టనున్నట్లు నేదరపల్లి జయరాజ్, మనోజ్ సోమవారం స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు. మస్తాన్ స్వామి కొండ వద్ద 20 సెంట్ల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం స్పందనలో ఫిర్యాదు చేశారు. కంభం పంచాయతీ పరిధిలోని కూరగాయల దుకాణాలన్నీ మార్కెట్‌లోనే ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

పెద్దారవీడు: వేగంగా వచ్చిన జీపు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడికి గాయాలయ్యాయి. మండలంలోని ఎస్.కొత్తపల్లె బస్టాండ్ వద్ద సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దారవీడు గ్రామానికి చెందిన వాడకొప్పుల నాగేంద్రబాబు మార్కాపురం పట్టణానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. అదే సమయంలో శ్రీశైలం నుంచి మార్కాపురం వెళ్తున్న జీపు కొత్తపల్లె బస్టాండ్ వద్ద వెనుక నుంచి నాగేంద్రబాబును ఢీకొట్టింది. కాలికి గాయమైన నాగేంద్రబాబును సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పులి రాజేష్ తెలిపారు.


గాయపడిన నాగేంద్రబాబు

ఇంటింటికీ కుళాయి నీరు


జల్ జీవన్ మిషన్ పథకం సర్టిఫికెట్ అందిస్తున్న ఏఈ

కొనకనమిట్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో హర్ ఘర్ జల్(జల్‌జీవన్ మిషన్) పథకం కింద గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి తెలిపారు. సోమవారం మండలంలోని సలనూతల గ్రామంలో కుళాయిలు ఏర్పాటు చేసి నీరు సరఫరా చేస్తున్న సందర్భంగా ప్రజలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ముమ్మాయపాలెం, బోడపాడు, బుడంకాయలపాడు, బచ్చలకూరపాడు, వింజవర్తిపాడు గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పథకం కింద జేజేఎం, ఐఎస్ఏ నారాయణ సేవా సంస్థ ద్వారా కుళాయి కనెక్షన్ పనులు నూరు శాతం పూర్తి చేశామన్నారు. అనంతరం సర్పంచ్ అంజనీశివకుమారి, అంజయ్యకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాయబ్ రసూల్, సేవా సమితి కోఆర్డినేటర్ సుబ్బారావు, మోహన్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ డౌన్‌తో నిలిచిన రిజిస్ట్రేషన్లు


రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ప్రజలు

మార్కాపురం టౌన్: సర్వర్ సమస్య తలెత్తడంతో మార్కాపురంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఈ నెల 27వ తేదీన కూడా సర్వర్ సమస్య తలెత్తడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ఉత్తమ ప్రతిభా పురస్కారానికి ఇద్దరు ఎంపిక

దొనకొండ: స్థానిక బీసీ హాస్టల్‌లో 10వ తరగతి చదివి ఉత్తమ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన బోయ వరుణ్ నందన్ 600 మార్కులకు గాను 560 మార్కులు, కాటి వెంకట నవీన్‌కు 600 గాను 543 మార్కులు సాధించారు. వీరివురికి ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారం సోమవారం ఇచ్చారు. అలాగే ఉత్తమ వసతి గృహ సంక్షేమాధికారిగా భూమా సురేష్‌కు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.


ఉత్తమ పురస్కారం అందుకుంటున్న విద్యార్థులు

బీమా చెక్కులు అందజేత

తర్లుపాడు: స్థానిక బీసీ ముదిరాజ్ కాలనీలో ఇటీవల నరసింగం రామచంద్రుడు, గోగు శ్రీనివాసులు సహజ మరణం చెందారు. వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద కుటుంబ నామినీలు నరసింగం బుజ్జి, గోగు వెంకటరమణకు రూ.10 వేల చెక్కులను ఎంపీపీ భూలక్ష్మి, ఎంపీటీసీ వి.అంకమ్మ, సర్పంచ్ పి.వరాలు అందజేశారు. త్వరలో మిగిలిన డబ్బు బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని ఎంపీపీ చెప్పారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసులు, వలంటీర్లు పాల్గొన్నారు.


చెక్ అందజేస్తున్న ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ

వలంటీర్లు మెరుగైన సేవలు అందించాలి

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ వలంటీర్లు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వాగుమడుగు, కొనకనమిట్ల, వద్దిమడుగు, చింతగుంట, సిద్ధవరం సచివాలయాల పరిధిలోని గ్రామాల వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వలంటీర్లు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం అందుకుని అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జనార్దన్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.


వలంటీర్లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చందవరం ఆర్‌బీకే తనిఖీ

దొనకొండ: మండలంలోని చందవరం రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ సోమవారం తనిఖీ చేశారు. ఆర్‌బీకేలో రైతులకు కావాల్సిన పురుగు మందు, విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. కావాల్సిన రైతులు ఆర్‌బీకే సిబ్బందిని సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

బేస్తవారిపేట: కారును మోటార్ సైకిల్ ఢీకొట్టిన సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన బేస్తవారిపేట మండలంలోని సోమవారిపేట సమీపంలో తోకపల్లె-కడప హైవేరోడ్డుపై సోమవారం జరిగింది. గిద్దలూరుకు చెందిన బొంతల రంగప్రసాద్ మోటార్ సైకిల్‌పై కంభం నుంచి గిద్దలూరు వెళ్తున్నాడు. సోమవారిపేట సమీపంలో ఆర్టీసీ బస్‌ను ఓవర్‌టేక్ చేసే సమయంలో జమ్మలమడుగు నుంచి శ్రీశైలం వెళ్తున్న కారును ఎదురుగా ఢీకొట్టింది. రంగప్రసాద్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సాంకేతికతతో సాగు ఖర్చు తగ్గుదల

తాళ్లూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా రైతులు సాంకేతికత వినియోగంతో ఖర్చును తగ్గించుకోవాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు కోరారు. లక్కవరం, నాగంబొట్లపాలెం, తాళ్లూరు, కొత్తపాలెం పరధిలోని రైతులకు సోమవారం జై హనుమాన్ డీలర్ ద్వారా ఏరోస్పేస్ కంపెనీ రూపొందించిన డ్రోన్‌ను పిచికారీ నిమిత్తం ఎలా ఉపయోగించుకోవాలలో రైతులకు ప్రదర్శించారు. తాళ్లూరు, నాగంబొట్లపాలెం సర్పంచి మేకల చార్లెస్ సర్జన్, సుబ్బారావు, ఉప సర్పంచి మస్తాన్ వలి, విజిలెన్స్ కమిటీ మెంబర్ అనిల్‌కుమార్ రెడ్డి, ఉప సర్పంచి మస్తాన్ వలి, కోటేష్, వీఏఏలు నాగరాజు నాయక్, వీరాంజనేయులు, శ్రీను, హనుమాన్ ప్రతినిధి కృపాల్, టెక్నీషియన్ పైలెట్ దినేష్ పాల్గొన్నారు.

ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయండి


ఎమ్మెల్యే మద్దిశెట్టికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏపీహెచ్‌ఎంహెచ్‌ఐడీ ఈఈ

దర్శి: పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏపీహెచ్‌ఎమ్‌హెచ్‌ఐడీ ఈఈ.. ఆయన్ను కలిశారు. ఎమ్మెల్యే వేణుగోపాల్ మాట్లాడుతూ పనులు నిదానంగా నడుస్తున్నాయని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అందుకు తమ సహకారం పూర్తి స్థాయిలో ఉంటుందని చెప్పారు.

రైతు భరోసాకు 9,794 మంది అర్హులు

పుల్లలచెరువు: మండలంలోని 19 పంచాయతీల్లో 9,794 మంది రైతులు రైతు భరోసా పథకానికి అర్హులుగా నమోదయ్యారని మండల వ్యవసాయాధికారి సుధీర్‌బాబు తెలిపారు. వారి ఖాతాల్లో రూ.5.55 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేయనున్నట్లు చెప్పారు. రైతులంతా ఈ నెల 31వ తేదీలోపు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.

సంక్షేమ సేవకులు.. వలంటీర్లు


వలంటీర్లను సత్కరిస్తున్న మంత్రి సురేష్

● మంత్రి ఆదిమూలపు సురేష్

పెద్దారవీడు: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటి ముంగిటకే అందిస్తున్న సంక్షేమ సేవకులు.. వలంటీర్లు అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. మండలంలోని గొబ్బూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో వలంటీర్లకు సేవ వజ్ర, వజ్ర, మిత్ర అవార్డులు అందజేసి ప్రభుత్వ నగదు పురస్కారాలు, మెడల్, ప్రశంసపత్రాలు అందించి ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, మంచం నుంచి కదలలేని వారికి వలంటీర్లు సేవలందించడం ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ, ఎంపీటీసీ గుండారెడ్డి యోగమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, డీఎల్‌డీఓ సాయికుమార్, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, డీటీ రాజేష్, ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ నూర్‌అహ్మద్, నాయకులు బత్తుల కాశయ్య, గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రాచగొర్ల వెంకటపిచ్చయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

శరవేగంగా రీ సర్వే

కురిచేడు: మండలంలో సమగ్ర భూసర్వే శరవేగంగా జరుగుతోందని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి పేర్కొన్నారు. గంగదొనకొండలో సోమవారం రీ సర్వే డ్రోన్ ను సర్పంచ్ ఆసుపల్లి రామలక్ష్మమ్మతో కలిసి ప్రారంభించారు. నాగిరెడ్డి మాట్లాడుతూ మండలంలో రెండు వంతులు సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. గంగదొనకొండలో 485 సర్వే నంబర్ల పరిధిలోని 4668.27 ఎకరాల భూమిని సోమవారం సర్వే చేశారు. దీంతో భూ సమస్యలు పరిష్కారం అయిపోయి రాబోవు వంద సంవత్సరాల వరకు రికార్డులు పటిష్ట పడతాయన్నారు. నాయకులు ఆసుపల్లి భాస్కరరెడ్డి, చెన్నారెడ్డి, వైవీ సుబ్బయ్య, కండె గంగయ్య, గండి సంతారావు, అందె సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, గోదల సుబ్బారెడ్డి, కాశిరెడ్డి, వేమా శ్రీను, బెల్లం చంద్రశేఖర్, పుల్లారెడ్డి, వేమా వెంకటనారాయణ, జీవీ రత్నం, సర్వేయర్ నాగేశ్వరరావు, కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అమృత్ సరోవర్ పనుల పరిశీలన

ముండ్లమూరు: మండలంలోని పులిపాడు చెరువు వద్ద జరుగుతున్న అమృత్‌సరోవర్ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రంగారావు సోమవారం పరిశీలించారు. చెరువులో పూడికతీత పనులు, కట్టమీద చెట్లు తొలగింపు పనులను పరిశీలించారు. ఏపీఓ కొండయ్య, టీఏ సలోము, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

మార్కాపురం డివిజన్

99516 02963 (మార్కాపురం)

99122 25435 (గిద్దలూరు)

Office mail : sakshiongads@gmail.com

నేడు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చి పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి నవశకానికి నాంది పలికి నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నివాసం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. అక్కడి నుంచి బస్టాండ్ వద్దకు చేరుకుని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తామని తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడతారని, సాయంత్రం మండలంలోని గంగపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

మంత్రి సురేష్ చొరవతో సిమెంటు రోడ్డు నిర్మాణం

పుల్లలచెరువు: రాష్ట్ర పురపాలక, మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ చొరవతో పుల్లలచెరువు ఎస్సీకాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి అడుగు ముందుకు పడింది. జిల్లా పరిషత్ నుంచి రూ.5 లక్షలు, సీఎండీఎస్ నుంచి రూ.5 లక్షలు మంజూరు కావడంతో సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రఘు, ఎంపీటీసీ రాములు, నాయకులు కాశయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి సురేష్ చొరవ చూపి రహదారి వేయించినందుకు ఎస్సీకాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.


పుల్లలచెరువు ఎస్సీకాలనీలో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్‌నగర్ బ్రాంచి
చిరునామా: హెచ్.నెం.45/24, శ్రీ ఆంజనేయస్వామి టెంపుల్ ఎదురు, అశోక్‌నగర్, కర్నూలు-518005. ☎ 08518-289567

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు / సహహామీదారులు / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు / సహహామీదారులు / తనఖాదారులు / హామీదారులు (దిగువ పట్టికలో పేర్కొనబడినవి) నుండి సెక్యూరిటీ క్రెడిటార్ అనగా పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయిమొత్తము (దిగువ పట్టికలో పేర్కొనబడినవి) రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఇ-వేలం ప్రక్రియలో 14 జూన్ 2023, మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు విక్రయించబడును. ఆస్తుల యొక్క రిజర్వుధర మరియు జమచేయవలసిన బయానా యొక్క వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఖాతా యొక్క పేరు, ఋణగ్రహీత/లు, హామీదారు/లు, మొ॥: మెస్సర్స్ దండా కాటన్ ట్రేడర్స్,
రిజిస్టర్డ్ ఆఫీస్: డి.నెం.6-6-37, సాయిలోక్ కాంప్లెక్స్, 6/1, అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
పార్టనర్-I: శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, పార్టనర్-II: శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య
సహహామీదారులు/తనఖాదారులు/హామీదారులు: (పేర్కొన్న సంస్థల ద్వారా పొందబడిన అన్ని పరిమితుల కోసం)
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు తరఫున చట్టబద్ధవారసులు:
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి దండా శ్రావణి, తండ్రి: శ్రీ సుబ్బారావు మరియు తల్లి: లేటు దండా విజయలక్ష్మి R/o.హైదరాబాద్.
మెస్సర్స్ శ్రీ విజయ సాయి కాటన్ ఏజెన్సీ, డి.నెం.76/97/439/3/D/3, గౌతమ సీడ్స్ కార్పొరేషన్ దగ్గర, బళ్ళారి రోడ్డు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్. యజమాని: లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు
సహహామీదారులు/తనఖాదారులు/హామీదారులు: (పేర్కొన్న సంస్థల ద్వారా పొందబడిన అన్ని పరిమితుల కోసం)
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు తరఫున చట్టబద్ధవారసులు:
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి దండా శ్రావణి, తండ్రి: శ్రీ సుబ్బారావు మరియు తల్లి: లేటు దండా విజయలక్ష్మి R/o.హైదరాబాద్.
మెస్సర్స్ సుమంగళ్ అగ్రి బయోటిక్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్స్, యస్.ఆర్.పేట, కర్నూలు.
డైరెక్టర్-I: శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, డైరెక్టర్-II: శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య
సహహామీదారులు/తనఖాదారులు/హామీదారులు: (పేర్కొన్న సంస్థల ద్వారా పొందబడిన అన్ని పరిమితుల కోసం)
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు తరఫున చట్టబద్ధవారసులు:
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యస్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి దండా శ్రావణి, తండ్రి: శ్రీ సుబ్బారావు మరియు తల్లి: లేటు దండా విజయలక్ష్మి R/o.హైదరాబాద్.

ఆస్తి నెం-1: ఎ.పి., ప్రకాశం జిల్లా, మార్కాపురం గ్రామము, లక్ష్మీనరసింహ గ్రానైట్స్ ప్రక్కన, జగద్గురు స్పిన్నింగ్ మిల్ క్వార్టర్స్ దగ్గర, డి.నెం.317/1, N మరియు 318/ B.2 .K నందు యు॥ 0.80 సెం॥ మరియు యు॥ 0.45 సెం॥ (మొత్తం యు॥ 1.25 సెం॥) విస్తీర్ణమునకు సంబంధించిన యావత్తు.
ఎ.పి., ప్రకాశం జిల్లా, మార్కాపురం గ్రామము & మండలం, లక్ష్మీనరసింహ గ్రానైట్స్ ప్రక్కన, జగద్గురు స్పిన్నింగ్ మిల్ క్వార్టర్స్ దగ్గర, డి.నెం.317/1, M, 318/B.2.H, 317/1N, 318/B2K, 318/B2E, 318/B2J మరియు 318/B2D నందు యు॥ 0.62 సెం॥, యు॥ 0.52 సెం॥, యు॥ 0.84 సెం॥, యు॥ 0.50 సెం॥, యు॥ 0.94 సెం॥, యు॥ 0.52 సెం॥ మరియు యు॥ 1.03 సెం॥ (మొత్తం యు॥ 4.97 సెం॥) విస్తీర్ణమునకు సంబంధించిన యావత్తు.
డాక్యుమెంట్ నెం.799/2006, యస్.నెం.317/1N & 318/B2K. దీనికి హద్దులు: తూర్పు: సర్కారు కెనాల్; పడమర: డి.సుబ్బారావు స్థలము; ఉత్తరం: డి.సుబ్బారావు స్థలము; దక్షిణం: గోరంట్ల వెంకట సుబ్బయ్య స్థలము.
డాక్యుమెంట్ నెం.20/2005, యస్.నెం.318/B2D. దీనికి హద్దులు: తూర్పు: తిరుమలశెట్టి పద్మావతి భూమి; పడమర: సర్కారు డొంక (దర్శి రోడ్డు); ఉత్తరం: ఉపాధ్యాయుల రామకుమారి యొక్క భూమి; దక్షిణం: సొంత భూమి.
డాక్యుమెంట్ నెం.1297/2005, యస్.నెం.317/1N & 318/B2K. దీనికి హద్దులు: తూర్పు: కాలువ కట్ట; పడమర: సొంత భూమి; ఉత్తరం: తిరుమలశెట్టి ప్రసాద్ లైన్; దక్షిణం: గోరంట్ల వెంకటేశ్వర్లు భూమి.
డాక్యుమెంట్ నెం.436/2004, యస్.నెం.318/B2E & 318/B2J. దీనికి హద్దులు: తూర్పు: గోరంట్ల వీరయ్య భూమి; పడమర: సొంత భూమి; ఉత్తరం: తిరుమలశెట్టి ప్రసాద్ లైన్; దక్షిణం: పుట్టా నాగేంద్రమ్మ భూమి.
డాక్యుమెంట్ నెం.441/2004, యస్.నెం.318/1M & 318/B2H. దీనికి హద్దులు: తూర్పు: గోరంట్ల వెంకట సుబ్బయ్య మొ॥ భూమి; పడమర: సొంత భూమి; ఉత్తరం: తిరుమలశెట్టి ప్రసాద్ లైన్; దక్షిణం: పుట్టా నాగేంద్రమ్మ భూమి.
రిజర్వుధర : రూ.3,49,87,500/- (అక్షరాల మూడు కోట్ల నలభై తొమ్మిది లక్షల ఎనభైఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.34,98,750/-, బిడ్ పెంపుదల : రూ.3,50,000/-, IFSC CODE: UBIN0802930, A/C NO: 029311010000014

ఆస్తి నెం-2: ఎ.పి., ప్రకాశం జిల్లా, మార్కాపురం గ్రామము & మండలం, యస్.హెచ్-5 రోడ్డు, వెజిటబుల్ మార్కెట్ దగ్గర, సర్వే నెం.643/E7, 643/E8 & 643/E9, నందు యు॥ 2.75 సెం॥ విస్తీర్ణమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: యు॥ 1.44 సెం॥లకు హద్దులు: తూర్పు: సర్కారు డొంక (దర్శి రోడ్డు); పడమర: సర్కారు డొంక; ఉత్తరం: వై.అన్నపూర్ణమ్మ భూమి; దక్షిణం: అప్లికెంట్ భూమి. దీనికి హద్దులు: యు॥ 1.31 సెం॥లకు హద్దులు: తూర్పు: సర్కారు డొంక (దర్శి రోడ్డు); పడమర: సర్కారు డొంక; ఉత్తరం: దండా విజయలక్ష్మి భూమి; దక్షిణం: ఎగ్రికల్చర్ భూమి.
రిజర్వుధర : రూ.1,85,62,500/- (అక్షరాల ఒక కోటి ఎనభైఐదు లక్షల అరవైరెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.18,56,250/-, బిడ్ పెంపుదల : రూ.2,00,000/-, IFSC CODE: UBIN0802930, A/C NO: 029311010000014

ఆస్తి నెం-3: ఎ.పి., ప్రకాశం జిల్లా, మార్కాపురం గ్రామము & మండలం, యస్.హెచ్-5 రోడ్డు, వెజిటబుల్ మార్కెట్ దగ్గర, సర్వే నెం.643/E5 & 643/E6 నందు యు॥ 2.00 సెం॥ విస్తీర్ణమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: యు॥ 1.90 సెం॥లకు హద్దులు: తూర్పు: సర్కారు డొంక; పడమర: వై.అన్నపూర్ణమ్మ భూమి; ఉత్తరం: వాసవి గ్రానైట్స్, కె.హనుమంతరావు భూమి; దక్షిణం: దండా సుబ్బారావు యొక్క స్థలము.
యు॥ 0.10 సెం॥లకు హద్దులు: తూర్పు: ఎగ్రికల్చర్ యొక్క స్థలము; పడమర: యస్‌హెచ్-5 రోడ్డు; ఉత్తరం: వాసవి గ్రానైట్స్, కె.హనుమంతరావు భూమి; దక్షిణం: దండా సుబ్బారావు యొక్క స్థలము.
రిజర్వుధర : రూ.1,52,50,250/- (అక్షరాల ఒక కోటి యాభైరెండు లక్షల యాభై వేల రెండు వందల యాభై రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.15,25,025/-, బిడ్ పెంపుదల : రూ.1,50,000/-, IFSC CODE: UBIN0802930, A/C NO: 029311010000014

బకాయిమొత్తం: ది.23.05.2023 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.10,50,65,368.95 (అక్షరాల పది కోట్ల యాభై లక్షల అరవై ఐదు వేల మూడు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు తొంభై ఐదు పైసలు మాత్రమే) మరియు వడ్డీ.
అక్నాలెడ్జ్‌మెంట్ తేదీ / పేపర్ పబ్లికేషన్ నుండి విముక్తి హక్కు 15 రోజుల వరకు ఉంటుంది, ఏది ముందైతే అది.
బయానా సమర్పించడానికి చివరి తేది: 13.06.2023 సా॥ 5.00 గం॥ల వరకు
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం: 14.06.2023 మ॥ 3.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు వేలం చివరి 10 నిమిషాలలోపు వేలం వేసిన ప్రతిసారీ వేలం ముగింపు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా www.unionbankofindia.co.in నందు సందర్శించండి మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: www.mstcecommerce.com
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.)

తేది : 29.05.2023
ప్రదేశం : కర్నూలు

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా